ఈ వారం కథ

# పగిలిన పడగ

ఎం.సి.హెచ్. పూర్ణచంద్రరావు



పడగెత్తిన పాములా కస్సుమని లేచాడు.

"ఏమిటే? వచ్చేప్పుడు కొబ్బరికాయలూ, కూరగాయలూ తీసుకు రావాలా? ఆ క్రొత్త వూరు అయితే మాత్రం ఏం? ఆఫీసు నుంచి అటే క్లబ్‌కు వెళ్తున్నా! ఆ చెత్త పనులకు నువ్వే తగలడు"

"ఏమిటే, చాలా దూరమా? కాళ్ళేం అరిగిపోవులే. ఆ. ఇంకోసారిలా కూరలు తేండీ, నారలు తేండీ అని చెప్పకు. నేనేం చేస్తానో నాకే తెలియదు"

విసురుగా బయటకు వెళ్ళిపోయాడు నాగరాజు.

"ఒరేయ్, సాయంత్రం కాలేజీ నుంచి వచ్చేటప్పుడు"...

"అమ్మో, నాకు ఆ పని మాత్రం చెప్పకు. కాలేజీ అయిపోగానే గ్రౌండ్‌కెళ్ళాలి. అదిగో రాణీ వుందిగా, దాని కాలేజీ దగ్గరే బజారు. అది తెస్తుందిలే" అంటూ వెళ్ళిపోయాడు కుమార్ రాజా!

"ప్చ్!" నిట్టూర్చింది ఆమె.

"ఒసేవ్ రాణీ రేపు శుక్రవారం. పూజా, సామాన్లు, కాస్త కూరగాయలూ తెచ్చి పెట్టవే. ఆ తండ్రీ కొడుకులకు ఇంటి విషయాలేవీ పట్టవు. పనిమనిషి కంటే హీనంగా వుంది నా పరిస్థితి ఈ ఇంట్లో

ఇన్నేళ్ళొచ్చినా మారలేదు మీ నాన్నగారు. ఎప్పుడూ 'టింగురంగా' అంటూ ఆఫీసూ, క్లబ్బూ అంటూ తిరగడమే తప్ప ఇంటి విషయాలూ, మంచీ చెడ్డ ఏమీ పట్టదు. వాడూ అలానే తయారవుతున్నాడు

ఆ ఆ నీవు నోరు విప్పకు. అర్థం అయ్యిందిలే నువ్వు కాలేజీ నుంచీ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళాలి అంతేగా, దూరం అయితే మాత్రం నాకు తప్పదు తల్లీ మీకూ మీకూ చెప్పడం దండగ నేను తెచ్చుకుంటాలే

ఈ వూరొకటి ఏవీ ఇళ్ళ దగ్గరకు రావు. నా రాతేంటో కాపరానికొచ్చింది మొదలూ మీ నాన్న జులుం భరించడమే తప్ప ఒక్క సానుభూతి లేదూ చట్టుబండలూ లేవు" అంటూ ఉస్సురుమంది.

సాయంత్రం ఏడున్నర గంటలయ్యింది. అది కొత్తగా కట్టిన ఉద్యోగుల కాలనీ. ఈ మధ్యనే వోపెన్ అయ్యింది. ఊరికి రెండు కిలోమీటర్ల చివర వుంది. బజారూ అంతే దూరం.

కాలనీలో ఉద్యోగులందరూ ఒక్కరొక్కరూ ఇళ్ళకు చేరుతున్నారు. చేతుల్లో సంచులూ, సరుకులూనూ.



పెద్ద...పెద్ద హీరోల చిత్రాలు కొబ్బరి కాయ కొట్టేరోజునే అన్ని ఏరియాల హక్కులు కొనుగోళ్ళు అయిపోతాయి. ఒక మాదిరి హీరోని అయితే ఫస్ట్ కాపీ చూశాక పూర్తవుతాయి. ఆలీ హీరోగా మనీషా ఫిలింస్ సంస్థ నిర్మించే 'ఘటోత్కచుడు' చిత్రం షూటింగ్ అక్టోబరు 24న ప్రారంభం కానున్నది. ఈ చిత్రం ఒక ఏరియా హక్కులు కొనుగోలు చేయాలనుకున్నారు నవరస నట సార్వభౌమ సత్యనారాయణ. ఈ విషయం ఈ చిత్ర నిర్మాత అచ్చిరెడ్డి గారికి చెప్పగానే సారీ...అన్ని ఏరియాల బిజినెస్ పూర్తయింది అని భాధగా చెప్పారట. చిత్రం ప్రారంభోత్సవం కాకుండానే అన్ని ఏరియాలు అమ్ముడు పోవడం మనీషా ఫిలింస్ సంస్థ నిర్మించే చిత్రాల విజయాల పట్ల డిస్ట్రిబ్యూటర్స్‌కు ఎంత నమ్మకమో ఇదో ఉదాహరణ.

'ఘటోత్కచుడు' చిత్రంలో నవరస నటసార్వభౌమ సత్యనారాయణ ఓ ప్రధాన పాత్రలో నటించ నున్నారు.

--మానస

అప్పటికే నాగరాజు కోపంతో బుసకొడ్తున్నాడు. అతను ఇంటికి వచ్చి దాదాపు అరగంటయ్యింది. ఇంటికి తాళం పెట్టి వుంది.

భార్య మీద పీకల్దాకా కోపంగా వుంది. తనొచ్చే టైమ్‌కు ఆమె లేకపోవడమే కాదూ తాళం వేసి వుంది. మళ్ళీ క్లబ్‌కు వెళ్ళి పోదామనుకుంటున్నాడు.

"ఏంటి గురువుగారూ ఫ్యామిలీ లేరా?" అంటూ పరామర్శించాడు ప్రక్క అపార్ట్‌మెంటులోని రామ్మూర్తి.

చిన్నగా నవ్వాడు. "మా ఇడియట్ నాకు వెయిటింగు డ్యూటీ. వేసిందీ రోజు!" అన్నాడు.

"అమ్మలేదా? అరే తాళం కూడా వేసింది. ఛీ! ఇప్పుడెలా? నేను స్నానం చేయాలి చిరాగ్గా వుంది" అన్నాడు అప్పుడే గ్రౌండ్ నుంచి వచ్చిన కుమార్ రాజా!

ఇంతలో నాగరాజుకు తెల్సిన ఇద్దరు, ముగ్గురు ఫ్రెండ్స్ వచ్చి బాతాఖానీలో పడ్డారు. ఆడవాళ్లకు మగవాళ్ళపై వుండే అశ్రద్ధపై ఆగకుండా లెక్చరిస్తున్నాడందులో ఒక భార్యా బాధితుడు..(?)

ఇంతలో దుమ్ము రేపుకుంటూ పోలీసు జీపు నాగరాజు ఇంటిముందాగింది.

"మెల్లగా దిగండమ్మా. ఇలా ఇవ్వండి ఆ కూరల సంచీ" అంటూ ఒక కానిస్టేబుల్ ఆమె చేతిలో కూరల సంచి అందుకున్నాడు. ఆమె, రాణీ జీపు వెనుక వైపు నుంచి దిగి ఇంటి దగ్గరకొచ్చారు.

ఎస్.ఐ. జీపులోంచి దిగాడు.

నాగరాజు అసహనంగా భార్య వైపు చూస్తూ "రాణీ ఏంటమ్మా? పోలీసు జీపులో వచ్చారేంటి? ఏమయ్యింది"

అతని గొంతులో మగతనపు అహం కొట్టొచ్చినట్టు.

"మీరేనా నాగరాజుగారు?" అడిగాడు ఎస్.ఐ. తలూపాడు నాగరాజు.

"కంగారేం లేదు. ఇటువంటి ధైర్యం గల్గిన శ్రీమతి వున్నందుకు మీకు ముందుగా నా కంగ్రాట్స్" అన్నాడు చేయిచాపుతూ.

"మీరు చాలా ప్రౌడ్ ఫీలవ్వాలండీ!"

"అసలేమయ్యింది సార్" అన్నారెవరో. అప్పటికే ఆ ఏరియాలో ఆడా,మగా, పిల్లా పీచూ అంతా జీపు దగ్గర కొచ్చారు.

"ఏం లేదండీ మీ భార్యా, పాప, కూరగాయలు తీసుకుని బజార్లోంచి కాలనీవైపు వస్తున్నారు. ఇద్దరు రౌడీ వెధవలు మీ పాపను వెంబడిస్తూ వస్తున్నారట.

వాళ్ళు అసహ్యంగా మాట్లాడుతూ, నానా గోల చేస్తున్నారు. చుట్టూ వున్న మగవాళ్ళు కూడా చూస్తూ వున్నారట వినోదంగా. అంతేగానీ వాళ్ళను అడ్డగించడానికి ఒక్కరంటే ఒక్కరు ముందుకు రాలేదు

ఈలోగా కోపం పట్టలేక మీ భార్య ఇద్దరిలో ఒకడిని చొక్కా పట్టుకుని ఎడాపెడా చెప్పుతో దుమ్ము దులిపేసింది. అదే పనిగా రెండోవాణ్ణి గూడా కిందపడేసి కాళ్లతో కుమ్మేసింది"

అంతలో అటుగా వస్తున్న మా సి.ఐ.గారు చూసి వెంటనే అక్కడికి వెళ్ళి ఆ ఇద్దర్నీ మళ్ళీ వీరగ్గొట్టి స్టేషన్‌లో పడేశారు.

వాళ్ళిద్దరూ ఆ ఏరియాలో చాలా వరస్ట్ ఫెలోస్!

వాళ్ళవల్ల చాల మంది చాలా రకాలుగా అవస్థలు పడుతున్నారు. కానీ వాళ్ళకు భయపడి మాకు చెప్పడం లేదు

ఈ రోజు మీ శ్రీమతిగారు చూపించిన ధైర్య సాహసాల వల్ల వాళ్ళిద్దరూ దొరికిపోయారు!

మా సి.ఐ.గారు చాలా థ్యాంక్స్ చెప్పి వీరిని జీపులో ఇంటి దగ్గర దింపి రమ్మన్నారు. నమస్తే! వెళ్ళొస్తానమ్మా!" అంటూ జీపెక్కి వెళ్ళిపోయాడు అతడు.

అందరూ ఆమెను ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఆ కళ్ళలో ఏదో అడ్మిరేషన్, గౌరవం.

ఆమె చిరునవ్వుతో తాళం తీయబోతుంటే "ఆగు నే తీస్తా" అంటూ నాగరాజు ఆమె చేతిలో కీస్ తీసుకున్నాడు.

అతని గొంతులో ఇదివరకటి మగతనపు అహం లేదు! తేలిక తనం అసలే లేదు!!

తల్లి చేతుల్లో కూరల సంచుల్ని ఎప్పుడో తీసుకున్నాడు కుమార్ రాజా.

ఆ రౌడీలంటే ఆ కుర్రకారుకి చాలా భయం!!

ఆమె కూతురు భుజాల చుట్టూ చేయివేసి లోపలికి నడిచింది ఠీవిగా.

◆

మిత్రునితో: ఏమిట్రా, నిన్ను పోలీసులు జైల్లో పెట్టారట!

మిత్రుడు: మొన్న మీటింగ్‌కు వచ్చిన జనం ఇసుక వేస్తే రాలనంతమంది వున్నారన గానే జనంపై ఇసుక విసిరాను, రాలుతుందే లేదో నని! అంతే, తలో తన్ను తన్ని పోలీసుల కప్పగించారు.





మిత్రునితో: వీడు నన్ను రోజూ చంపుతున్నాడ్రా!

మిత్రుడు: నీ జనన, మరణాలు నమోదు అవుతున్నాయో లేదో తెలుసుకో. లేకుంటే అదో ప్రమాదం!

— మహ్మద్ ఖాన్



ఒకప్పుడు యు.ఎన్.ఓ. కార్యదర్శిగా వున్న జాన్ పోస్టర్ డల్లస్‌కు ఒక ప్రత్యేక విమానం ఎప్పుడూ సిద్దంగా వుండేది. ప్రపంచంలో ఎక్కడ ఏవిధమైన సమస్య ఉద్భవించినా ఆయన ఏకాయెకీన అక్కడికి ఆ విమానంలో వాలేవాడు. ఒకసారి ఆయన చాలా బిజీగా వుండి బాగా అలసిపోయినప్పుడు ఏం తోచక వెళ్లి ఆ విమానంలో కూర్చున్నాడు.

ఎక్కడికి వెళ్లాలని పైలెట్ అడిగాడు.

''ఎక్కడికైనా పోనివ్వండి. నేడు సమస్య అంటూ లేని దేశం ఎక్కడుంది?'' అన్నాడు జాన్ పోస్టర్ ఉస్సూరుమంటూ! (జి.వి.జి.)